నాల్గవ భాగం

# నిశానాత్ మిర్జా

## మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ

# నిదర్శనాలు

మూలం :

అల్లామా సనావుల్లాహ్ అమృత్‌సరీ (రహ్మలై)

అనువాదం

షఫీఆ అహ్మదియా

ప్రకాశకులు :

మర్కజ్ దారుల్‌బిర్

అహ్మద్ నగర్, పెడన, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 08672 200003, 9912193013.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం

# మిర్జా చిహ్నాలు

'మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ తనను 'మసీహె-మౌవూద్' గా ప్రకటించుకున్నాడు. ఆ మాటని పటిష్ఠపర్చడానికి అతను కొన్ని చిహ్నాలు, ముందస్తు సూచికలు కూడా చేశాడు. కానీ అతను చెప్పిన ఏ భవిష్యవాణి కూడా సత్యమైనదిగా నిలవలేదు. అన్నీ అసత్యాలే. అంటే మిర్జా చేసిన ప్రకటన అసత్యంగా అతని నోటే నిరూపితమవుతుంది. ఆయన అసత్యవాది, పచ్చి అబద్ధాల కోరు. అలాంటి వ్యక్తి ముమ్మాటికి ప్రవక్త గానీ, మసీహ్ గానీ కాలేడు. దీనినే స్వయాన మిర్జా అసత్యాల ద్వారా క్లుప్తంగా వివరించడం జరిగింది. చదవండి, అధ్యయనం చేయండి, ఆలోచించండి...

## మొదటి నిదర్శనం

**"నా హయాంలో అన్ని జాతులవారు ఇస్లాం ధర్మాన్ని స్వీకరిస్తారు". తన వాదనకు బలంగా పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ క్రింది వాక్యాన్ని పఠించాడు.**

**"ఆయనే తన ప్రవక్తను మార్గదర్శకత్వం, సత్య ధర్మంతో పంపాడు, అది ఇతర ధర్మాలన్నిటిని అధిగమించడానికి."(సూరె ఫతహ్ :28)**

**(చష్మయె మారిఫత్ పేజి : 83)**

**గమనిక:**

వాస్తవమేమిటంటే పైన పేర్కొన్న వాక్యం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గురించి చెప్పబడింది.

పై ఆయతును పేర్కొన్న తరువాత మిర్జా ఇలా అన్నాడు: ఈ ఆయత్ శారీరకంగా, రాజకీయంగా హజ్రత్ మసీహ్ ('ఈసా' అలైహిస్సలాం) గురించి భవిష్యవాణిగా తెలుపబడింది. ఆ అధికృత మసీహ్ ద్వారానే ఉద్భవిస్తుంది. ఇదంతా మసీహ్ ఈ లోకానికి వచ్చిన తరువాతే జరుగుతుంది. ఆయన చేతుల మీదుగా ఇస్లాం ప్రపంచ నలుమూలలా వ్యాపిస్తుంది. ***(బరాహీనె అహ్మదియ్య :4/498-499)***

మరో చోట ఇలా అన్నాడు:

"అది ప్రళయానికి సమీప కాలం. దాన్ని పూర్తి చేసేందుకు అల్లాహ్ ఒక వారసుడిని నియమించాడు. అతను 'మసీహె మౌఊద్' పేరుతో పిలవబడ్డాడు.... ఆ బాధ్యత ముహమ్మద్ (స) దౌత్యానికి వారసుడైన నాపై వేయబడింది". ***(చష్మయె మారిఫత్ పేజి : 83)***

**గమనిక :** ప్రియపాఠకులారా..! పైన పేర్కొనబడిన ఆయతు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి భవిష్యవాణిగా తెలుపబడింది. కాని

మిర్జా మొదట్లో దీనిని మసీహ్ వైపు మళ్ళించి ఆ తరువాత తన వైపు మళ్ళించుకున్నాడు. తనే మసీహ్‌నని ప్రకటించుకున్నాడు. ప్రపంచమంతా ఆయన కాలంలో ఒకే జాతిగా మారిపోయిందా? లేదు కదా! ఇతను ఆ సూక్తి ద్వారా తనే మసీహ్‌నని నమ్మించడానికి ఒక నిదర్శనాన్ని తెలిపాడు. అది సత్యమైనదిగా ఋజువుకాలేదు. కాబట్టి అతను 'మసీహె మౌఊద్' కాదని తేలిపోయింది.

## రెండవ నిదర్శనం

**"మసీహ్ (మౌవూద్ (మిర్జా) దావా (ప్రకటన) చేసిన తరువాత 40 సంవత్సారాలు జీవించి వుంటారు".**

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ తన గురించి ఇలా చెప్పుకున్నాడు: "హదీసు ద్వారా తెలిసేదేమిటంటే 'మసీహె-మౌవూద్' తన ప్రకటన ('దావా') తరువాత 40 సంవత్సరాలు మాత్రమే జీవించి వుంటాడు".

*(తౌహ్ఫాయె-గోలడ్వేహ్: 127)*

**గమనిక :** మిర్జా తనే మసీహ్‌గా 1300 హి॥శ:సంవత్సరం ప్రకటించు కున్నాడు. హిజ్రీ 1326లో అతను మరణించాడు. అంటే తన ప్రకటన తరువాత అతను కేవలం 26 సంవత్సరాలే జీవించి తరువాత చని పోయాడు. అతని ప్రస్తావన ప్రకారం ఇంకా 14 సంవత్సరాలు జీవించి ఉండాల్సింది. "మసీహ్ తన ప్రకటన తరువాత 40 సంవత్సరాలు జీవిస్తారని మిర్జాయే స్వయంగా తన పుస్తకం 'తౌహ్ఫాయె-గోలడ్వేహ్127వ పేజిలో పేర్కొన్నాడు. కానీ వాస్తవం దీనికి విరుద్ధంగా ఋజువు అయింది. అంటే అతని రెండవ ప్రస్తావన (ప్రకటన) కూడా అసత్యంగా వ్యక్తమవుతుంది.

## మూడవ నిదర్శనం

**'మసీహె మౌఊద్ హజ్ చేస్తారు.'**

**మిర్జా ఇలా అన్నాడు : "ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి** వసల్లం) రాబోయె 'మసీహ్'ని తన అనుయాయిగా పరిగణించి ఆయన హజ్ చేస్తాడని పేర్కొన్నారు. 'కాబా' గృహానికి 'తవాఫ్' (ప్రదక్షిణం) చేస్తుండగా కలలో ఆయన్ను (మసీహ్) చూశారు." *(ఇజాలయె అవ్హామ్: 409)*

మరో పుస్తకంలో ఇలా వ్రాసాడు: "మసీహె మౌవూద్' (మిర్జా) క్రైస్తవులను ముస్లింలుగా మార్చి వారితో హజ్‌కు బయలు దేరుతారు". (అయ్యాముస్సులేహ్)

**గమనిక :** మిర్జా తానే మసీహ్‌గా ప్రకటించుకున్నాడు. విచిత్ర మేమిటంటే అతనికి హజ్ చేసే భాగ్యమే కలగలేదు. **'మసీహె-మౌవూద్' తప్పకుండా హజ్ చేస్తారని' హదీసులో వుంది. దీనిని స్వయంగా మిర్జా** కూడా ఒప్పుకున్నాడు. అయితే ఏ 'మసీహ్' గురించి ప్రవక్త (సల్లల్లాహు

అలైహి వసల్లం) భవిష్యవాణి చెప్పారో వారు మిర్జా మాత్రం కాదని తెలుస్తుంది.

## నాల్గవ నిదర్శనం :

'నిస్సందేహంగా ఆకాశంలో వివాహం జరిగిన వనిత నా 'నికాహ్'లో వస్తుంది'.

'మిర్జా' ఈ వాక్యాన్ని అహ్మద్ బేగ్ హోషియార్ పూరి కుమార్తెను ఉద్దేశించి చెప్పాడు. 'నా నికాహ్ ఆకాశంపైనే అయిపోయింద'ని తెలిపాడు.

*(తతిమ్మతుల్ వహీ – పేజి : 132)*

అంతే కాకుండా ఆ వివాహిత నా నికాహ్‌లో రావడమనేది తిరుగులేని విషయం. ఎందుకంటే అది అల్లాహ్ నిదర్శనాల్లో ఒకటి,

**"అల్లాహ్ వాక్కుల్లో మార్పు ఉండదు" (యూనుస్:64)**

అంటే నేను చెప్పింది జరిగి తీరుతుంది. ఒకవేళ ఇది గనక జరగకపోతే దైవవాక్కు అసత్యమవుతుంది. ***(ఇష్తిహార్–తబ్లీగె రిసాలత్ 16 అక్టోబర్ 3/115)***

**గమనిక :** మిర్జా చెప్పిన మాట నెరవేరలేదు. మసీహ్‌కు 'ఆకాశ వివాహిత' తో నికాహ్ జరగలేదు. అంటే మిర్జా నిజమైన మసీహ్ కాదు. 'నికాహ్ అవ్వకపోతే అల్లాహ్ మాట అసత్యమైనట్టే' అని మీర్జా చెప్పుకున్నాడు. ఇలా అల్లాహ్ వాక్యాలను అసత్యమని చెప్పడం అవిశ్వాసం. ఏ అల్పవిశ్వాసంగల వ్యక్తి కూడా ఇలా చెప్పడానికి సాహసించడు. వాస్తవంగా ఇతనే 'మసీహ్' అయివుంటే ఇతని నోట ఇలాంటి వాక్యాలు వెలువడేవి కావు.

## ఐదవ నిదర్శనం

**'ఆకాశ వివాహిత'తో నాకు సంతానం కలుగుతుంది.'**

అంతిమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రళయ సూచనల్లో హజ్రత్ మసీహ్ (అ)ను ప్రస్తావిస్తూ ఇలా సెలవిచ్చారు :

**"మసీహ్ వివాహం చేసుకుంటారు, అయనకు సంతానం కూడా కలుగుతుంది".**

పై హదీసు ప్రవక్త (స) తన గురించే చెప్పారని, తన శత్రువుల, వ్యతిరేకుల సందేహాలకు ఈ వాక్యం ద్వారా సమాధానం లభిస్తుందని అభిప్రాయపడ్డాడు. *(జమీమయే అన్జామ్ ఆథమ్: 53)*

**గమనిక :** కాని అలా జరగలేదు. ఎందుకంటే 'మిర్జా'కు వివాహం కాలేదు. వివాహం అవ్వాలంటే ఆ స్త్రీ భర్త 'మిర్జా సుల్తాన్ మహ్మూద్'

మరణించాలి. ఆయన మిర్జా జీవితంలో మరణించకపోతే 'మిర్జా' వివాహం ఆ స్త్రీతో ఎలా జరుగుతుంది? వివాహానికే ఆస్కారం లేనప్పుడు సంతానం ఎలా కలుగుతుంది? ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నోట వెలువడిన ఈ వాక్యం "మసీహ్ పెళ్ళి చేసుకుంటారు, ఆయనకు సంతానం కూడా కలుగుతుంది" అనేది ఈ బూటకపు మసీహ్ గురించి కానే కాదు. ప్రళయానికి అతి సమీపంలో ప్రళయ సూచనగా వచ్చే 'మసీహ్' గురించేనని మనం గమనించాలి. ఇలా అతను తనే 'మసీహ్'ననే మాటను పటిష్ఠ పరచుకోవ డానికి ప్రస్తావించిన ఐదవ చిహ్నం కూడా ఎలాంటి లాభాన్ని ఇవ్వలేక పోయింది.

## ఆరవ నిదర్శనం

'మిర్జా సుల్తాన్ మహ్మూద్ నా ముందే చనిపోతాడు.'

మిర్జా ఇలా అన్నాడు : "నేను పదేపదే చెబుతున్నాను. సుల్తాన్ మహ్మూద్ విధివ్రాతలో ఆయనకు మరణం సంభవించాల్సిందే. వేచి వుండండి. ఒక వేళ నేను అసత్యుణ్ణి అయితే ఈ భవిష్యవాణి పూర్తికాదు. నన్నే మృత్యువు కబళిస్తుంది". *(అన్‌జామ్ అథమ్, పాదసూచిక పేజీ : 31)*

**గమనిక :** పైన ప్రస్తావించిన వాక్యానికి భిన్నంగా మిర్జా సుల్తాన్ మహ్మూద్ కంటే ముందే 'మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ' మరణించాడు. అతను మరణించిన తరువాత కూడా 'మిర్జా సుల్తాన్' అనేక సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించారు. అంటే మిర్జా చెప్పిన ఈ నిదర్శనం కూడా నెరవేరలేదు. ఇలా అతని ఆరవ 'భవిష్యవాణి' కూడా నీరుగారిపోయింది. ఎందుకంటే అయన మసీహ్ కాదు. 'మసీహ్'నని ప్రకటించుకున్నాడే తప్ప వాస్తవంగా ఆయన 'మసీహ్' కానే కాదు. అల్లాహ్ వ్రాసిన దానిని సమస్త లోకాలవారు కలిసినా మార్చలేరు.

## ఏడవ నిదర్శనం

'నేను త్రిత్వానికి బదులుగా ఏకదైవారాధన (తౌహీద్) ప్రచారం చేస్తాను.'

మిర్జా ఇలా అన్నాడు: "ఇప్పుడు నా లక్ష్యమేమిటంటే నేను క్రైస్తవుల వ్యక్తి ఆరాధనా భావాలను త్రుంచి త్రిత్వ భావానికి బదులుగా ఏకదైవారాధన వ్యాపింప జేస్తాను. ప్రవక్త (సలల్లాహు అలైహి వసల్లం) స్థాయి, ఘనత, ఆయన వైభవాన్ని ప్రపంచ మంతటా చాటిచెబుతాను. ఈ లోకం నన్ను శత్రువుగా భావిస్తుంది. నేను 'మసీహె-మౌవూద్', 'మహ్దీ -మఅహూద్' నిర్వర్తించవలసిన బాధ్యతను పూర్తి చేస్తేనే నేను సత్యవంతుణ్ణి. అలా జరగక పోతే అందరూ సాక్షులుగా వుండండి 'నేను అసత్యుణ్ణి.'

*(అఖ్బారె బద్ర్ 19జులై: 1906 పేజీ:04)*

మిర్జా మరో రచనలో ఇలా అన్నాడు. 'ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మసీహ్ రాక గురించి వార్తనిచ్చారు. "ఆయన చేతుల మీద క్రైస్తవ మతం అంతమైపోతుందని, ఆయనే వారి 'శిలువ'ను విరిచి వేస్తారని చెప్పారు." *(షహాదతుల్ ఖుర్ఆన్: పేజి:12)*

**గమనిక:** సోదరులారా..! బూటకపు మసీహ్ (మిర్జా) రావటం కూడా అయి పోయింది. పోవటం కూడా అయిపోయింది. ఆయన తన మాట ప్రకారం అసత్యుడుగా నిలిచారు. అంతా తను చెప్పిన నిదర్శనానికి విరుద్ధంగానే జరుగుతోంది. క్రైస్తవ మతం అంతం కాలేదు కదా! మరింత అభివృద్ధి చెందింది, చెందుతూనేవుంది. ఇలా మిర్జా ఏడవ చిహ్నం కూడా గాలిలో కలిసిపోయింది. ఈ నిదర్శనం మిర్జాను 'అసత్య వాది'గా నిలబెట్టింది.

## ఎనిమిదవ నిదర్శనం

'మౌలానా సనాఉల్లాహ్ అమృత్‌సరీ నా జీవితంలోనే మరణిస్తారు'.

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ తనకు ప్రత్యర్థి అయిన అల్లామా 'సనావుల్లాహ్ అమృత్ సరీ' గారికి ఒక లేఖ వ్రాశారు ...

"గౌరవనీయులైన సనావుల్లాహ్ గారికి 'అస్సలాము అలా మనిత్తబఅల్ హుదా'...

చాలా కాలంగా మీరు, మీ పత్రిక 'అహ్లె- హదీసు'లో నన్ను అసత్యవాదిగా, అవిశ్వాసిగా ప్రచారం చేస్తున్నారు. మీరు నన్ను ధూర్త్కారి, అబద్ధాలకోరు, దజ్జాల్ అనే పేర్లతో గుర్తు చేస్తూ ఉంటారు. ఈ వ్యక్తి అల్లాహ్‌పై, ప్రవక్త(స) పై అబద్ధం చెబుతున్నాడని, ఇతను దజ్జాల్, అసత్యుడు, అవిశ్వాసి, తనను మసీహె మౌవూద్' అని తప్పుడు దావాలు చేస్తున్నాడని ప్రచారం చేస్తున్నారు. మీ కారణంగా నేను ఎంతో దుఃఖాన్ని భరించాను. ఓపిక పట్టాను. కానీ నేను ఒక ఉన్నత బాధ్యత కొరకు నియమించబడ్డాను. మీరు నాపై లేని పోని అభాండాలు వేసి ప్రజలను నా వద్దకు రాకుండా ఆపుతున్నారు. దూషణలతో, పరుష పదాలతో నన్ను స్మరిస్తున్నారు. వాటిని మించిన కఠిన వాక్యాలు బహుశా లేవేమో. ఒక వేళ మీరు చెప్పేవిధంగా నేను అసత్యుణ్ణి, దజ్జాల్‌ని అయివుంటే నాకు మీ జీవితంలోనే మృత్యువు సంభవిస్తుంది. ఎందుకంటే కల్లోల జనకులు, అసత్యవాదులు ఎంతో కాలం బ్రతికుండరు. వారు తమ శత్రువుల జీవితంలోనే అతి హీనమైన చావు చస్తారు. అల్లాహ్ భక్తులు పెడదారి పట్టకుండా ఉండటానికి అలాంటి వారికి చావే మేలు. ఒకవేళ నేను మీరనుకున్నట్టు అసత్యుణ్ణి కాక 'మసీహె మౌవూద్'ని అయివుంటే.. అల్లాహ్‌తో మాట్లాడే భాగ్యం నాకు కలిగి ఉంటే నేను అల్లాహ్ కరుణపై నమ్మకం వుంచుతాను. మీరు దైవ సంప్రదాయం ప్రకారం ధిక్కారులకు

లభించే శిక్ష నుండి బయట పడలేరు. అది మానవుల చేతులతో కాదు అల్లాహ్ తరుపున వచ్చే శిక్షే ఉంటుంది. ఉదా: ప్లేగ్ వ్యాధి, కలరా వ్యాధి లాంటి వ్యాధులు మీకు నేను జీవించి ఉండగానే సోకుతాయి. ఇది ఎలాంటి 'ఇల్హామ్' లేక దైవ వాణి నుంచి కాదు, నేను అల్లాహ్ సమక్షంలో దుఆ చేసి తీర్పు కోరుతున్నాను.

"ఓ నా స్వామీ! అన్నీ చూస్తున్నవాడా! ప్రతిదీ చేయగలవాడా! ఓ సర్వజ్ఞునీ! నా మనోగతాన్ని గురించి తెలిసినవాడా! నేను మసీహ్ మౌవూద్‌ని అని చెప్పుకునే మాట కేవలం కల్పన అయివుంటే, నేను నీ దృష్టిలో కల్లోల జనకుణ్ణి, అబద్ధాల కోరుని అయివుంటే, అహోరాత్రులు అభూతకల్పనలను కల్పించటమే నా పని అయివుంటే...

ఓ ప్రభువా! నేను నీ సన్నిధిలో వేడుకుంటున్నాను- మౌల్వీ సనావుల్లాహ్ జీవిత కాలంలోనే నన్ను చంపేయి. నా మరణం ద్వారా ఆయనకు, ఆయన వర్గానికి సంతోషాన్ని ఇవ్వు- ఆమీన్"

ఒక వేళ సనావుల్లాహ్ నా మీద వేస్తున్ననిందలు నిజం కాకపోతే నా జీవితంలోనే ఆయన్ను మనిషి చేత్తో కాకుండా స్వయంగా నువ్వే ఆయన్ను శిక్షించు. అతన్ని ప్లేగు, కలరా లాంటి వ్యాధులతో అంతం చెయ్యి. ఆయన నా వద్దకు వచ్చి నా వర్గీయుల ముందు తౌబా చేస్తేనేగాని ఆయన్ను క్షమించవద్దు. నేను ఆయన చేత చాలా వేధింప బడ్డాను. సహించాను కానీ ఇప్పుడు ఆయన హద్దుమీరి ప్రవర్తిస్తున్నారు. నన్ను, ప్రజలకు అతి ప్రమాదంలో ముంచే హానికరమైన వ్యక్తిగా లోకానికి పరిచయం చేస్తున్నారు. ప్రపంచంలోకెల్లా నేనే పెద్ద అసత్యుడిగా, దూరపు ప్రదేశాలలో నా గురించి పెద్ద అబద్దాల కోరు, రెండు నాలుకలువాడని, గూండా అని ప్రచారం చేశారు. ఇలాంటి నిందలు సత్యవంతులపై ఎలాంటి ప్రభావం చూపించవంటే నేను సహనం పాటించే వాడిని, కానీ నేను గమనిస్తున్నాను.. సనావుల్లాహ్ ఆ నిందలతో నా లక్ష్యాన్ని నిలిపివేయాలని చూస్తున్నారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం), నన్ను పంపించిన వాడు నిర్మించిన కట్టడాన్ని కూల్చివేయాలని పన్నాగం పన్నుతున్నారు. ఇప్పుడు నువ్వే మా ఇద్దరి మధ్య సరైన తీర్పునివ్వాలి. నీ దృష్టిలో కల్లోల కారకుణ్ణి, అబద్ధాలకోరును సత్యవంతుని జీవితంలోనే ఈ లోకాన్నుంచి లేపుకో. లేక మృత్యువుకు దగ్గరలో ఉండే ఏదైనా ఆపదలో పడవేయి.

ఓ నా ప్రియ ప్రభువా! నువ్వు ఇలాగే చెయ్యి. ఆమీన్.. ఆమీన్..

(ఆఖరిలో సనావుల్లాహ్ గారితో ఒక మనవి దీన్ని మీరు మీ పత్రికలో ప్రచురించండి. దీని క్రింద మీరు ఏం వ్రాయాలనుకున్నా వ్రాయవచ్చు. ఇప్పుడు తీర్పు అల్లాహ్ చేతిలో వుంది.)

**గమనిక :** మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియాని పైన పేర్కొన్న మాటలు 'ముబాహలా'గా వ్యవహరించబడతాయి. ఈ 'ముబాహలా'లో మిర్జా గులాం అహ్మద్ అబద్ధాలకోరుగా నిలిచాడు. అల్లామా సనావుల్లాహ్ జీవితంలోనే, సనావుల్లాహ్ గారికి రావాలని కోరుకున్న 'కలరా' వ్యాధి మిర్జాకే సోకింది. అతను మరుగుదొడ్లో హీనమైన చావుకు గురయ్యాడు. అతని చావు తరువాత మౌలానా సనావుల్లాహ్ 40 సంవత్సరాలు జీవించారు.

**మిర్జా మరణం :** 1908

**మౌలానా సనావుల్లాహ్ మరణం :** 1948. ఇలా ఆయన ఎనిమిదవ భవిష్యవాణి కూడా పూర్తి కాలేదు. చివరిలో అల్లాహ్ ఆయన చావుతో మిర్జా విధేయులకు గుణపాఠం నేర్పాడు.

## చివరి మాట :

అల్లాహ్ నిర్ణయించిన విధిని మార్చాలని అనుకునేవారికి ఎలాంటి గతి పడుతుందో మనం 'మిర్జా' జీవితం ద్వారా తెలుసుకున్నాము. ఎందుకంటే తనే 'మసీహ్'నని చెప్పుకోవడానికి మిర్జా ఎన్నో సూచనలను సూచించాడు. కాని దురదృష్టవశాత్తు ఏదీ నెరవేరలేదు. కొన్ని సార్లు మాట వరసకు చెప్పిన వాక్యాలు కూడా సత్యమైపోతాయి. కానీ మిర్జా చేసిన తప్పేమిటంటే ఇస్లాం ధార్మిక విషయాల్లో తల దూర్చి సమస్త ముస్లిం సమాజాన్ని పెడదారి పట్టించాలనుకున్నాడు. దానికి తగిన గుణపాఠం అల్లాహ్ అతనికి చెప్పాడు. అంతే కాకుండా ధార్మిక విషయాల్లో ఎవరు మార్పులు చేర్పులు చేయాలనుకున్నా వారు అల్లాహ్ శిక్షకు గురవుతారని ఈ సంఘటన హెచ్చరిస్తుంది.

అహ్మదీ సోదరులారా...!

మీరు ఇప్పటికైనా కళ్ళు తెరవండి. సత్యా, అసత్యాలను పరీక్షించి సత్యాన్ని ఎన్నుకునే సామర్థ్యం అల్లాహ్ ప్రతి మానవుడికి ప్రసాదించాడు. పెడదారిన పడి మార్గభ్రష్టత్వానికి గురికాకండి. మీ కర్మలను వృథా చేసుకోకండి. ఆలోచించండి. సరైన నిర్ణయం తీసుకోండి. ఇతరులకు మార్గదర్శకులుగా నిలవండి.

అల్లాహ్ మనందరికి సత్యాన్ని అన్వేషించే సౌభాగ్యాన్ని ప్రసాదించు గాక! ఆమీన్...

మరిన్ని వివరాలకు సంప్రదించండి

MARKAZ DARULBIR

Ahmed Nagar, PEDANA - 521366

Krishna Dist. A.P. Ph : 08672 200003, 9912193013